## మాగుంట

(5పేజీ తరువ)

పెళ్లి తరువాత పెరిగి కోవూరులో సామరస్యత, సామరస్యత తప్ప వ్యతిరేకత లేని పక్షం కావడం లేదు. ఎమ్మెల్యేగా శ్రీనివాసులు రెడ్డి నియోజక వర్గానికి కొత్త గాలి వచ్చిన తీరు వుండడం. కోవూరులో తిరిగి నిండు పెళ్లినే స్వాగతించినా కొత్త వచ్చినా సామరస్యత కల్గడం అందుకే అనుకూల అవకాశాలుగా కన్పిస్తున్నాయి. అయితే కోట నుంచి వచ్చిన ఇండిపెండెంట్ క్యాడర్ తప్ప, స్థానికంగా పచ్చ జెండా ధరించి వేసుకొని మాసి కార్యకర్తలు ప్రసన్న రెడ్డికి దొరకడం లేదు. మాగుంట వారి పత్రిక పెళ్లి ఒకప్పుడు కినుక్క అనుకుంటునే వారంతా గోడ మీద పిల్లుల వలె కూర్చొని వుంటడమా. ముఖం త్రిప్పించి మాయం కావడమా జరిగింది. తెలుగు దేశానికి స్వతహాగా కోవూరులో కార్యకర్తలు లేరు. పెళ్లకూరు ప్రభాకర రెడ్డి ఒక్కరు వుంటే ఆయన అలక పాన్పు పై పవళించి వున్నారు. సిపిఎం స్వంత కుంపటి పెట్టుకొని వుంది. ప్రతి ఎన్నికలో ఎర్ర బొక్కాల దళమే పచ్చజెండా రెప రెపలాడేట్లు చూసిందంత కాలం.

అసలే కార్యకర్తలకు కొరవగా వుంటే, పెళ్లకూరు ప్రభాకర రెడ్డి తెలుగుదేశానికి గుడ్ బై చెప్పి కాంగ్రెస్‌లో

చేరాలని 29 తేది నిర్ణయం తీసుకున్నారు. తండ్రి ప్రధానికి సన్నిహితుడని తెలిసినా, బంగారు గని వంటి పదవి వదిల్తినా, భవిష్యత్ పై ఆశతో అటు ముఖం చూపించకుండా, తెలుగుదేశాన్ని కనిపెట్టుకొని వుంటిని తనను టికెట్ విషయంలో విస్మరించడం పెళ్ల ప్రభాకర రెడ్డి జీర్ణించుకోలేకపోయారు. అటు అక్కడ అవకాశాలు రాక, అటు అక్కడూ పోక పెండేకి చెడ్డ రేవడి కావడమెందుకను కున్నట్లుంది – కాంగ్రెస్ ప్రవాహానికి ముహూర్తం నిర్ణయించారు. ఈ లోటును పూడ్చుకోవడం ప్రసన్న కుమార రెడ్డికి కొంచెం కష్టమే.

సిపిఎం కూడా ఈ ఎన్నికను చావు బ్రతుకుల సమస్యగానే భావించి పోరాడుతున్నది. తెలుగుదేశంతో చెలిమి వల్ల పదేళ్లకు పై నుంచి వారి బలమెంతో పెరిగా తెలియని పరిస్థితి ఏర్పడి వుంది. ఈ ఎన్నిక వారి స్వంత సత్తా నిరూపించే అవకాశం క్రింద లెక్క. రాష్ట్రంలో కొన్ని నియోజక వర్గాలలోనైనా తాము తెలుగుదేశం కంటే అధికంగా వున్నామని రుజువు చేయాలనేది వారి ప్రయత్నం. అందుకోసం వారు పూరూరు. గడప గడప తిరిగి తమ బల సమీకరణకు చెమటోడ్చి పనిచేస్తున్నారు. గెల్చినా గెలవక పోయినా తెలుగుదేశం కంటే అధిక ఓట్లు సంపాదించాలనేది వారి తాపత్రయం.

బిజెపి ప్రచారార్భటి మరో తీరులో వుంది. అయోధ్య పరిణామాల తర్వాత తమ పార్టీకి ప్రజలలో పెరిగిన ఆదరణ ఎంత మేరకు వుందో ప్రత్యక్షంగా తెలుసు కోవడానికి వారి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. కుర్రలో విత్తులు లేకున్నా కూతల ఆర్భాటం జోరుగా వుండవన్న సామెతగా జగం మాత్రం బాగానే చేస్తున్నారు. కార్యకర్తలకు, వారికి కొదవలేదు కదా! అయితే సిపిఎం, కాంగ్రెస్, తెలుగుదేశంల స్పీడు ముందు వీరు బాగా వెనుకబడి పోతున్నారు.

ఈ వారానికి ఎన్నికల పరిశీలన ఇదే! పోలింగుకు చాలా వ్యవధి వుంది కాబట్టి గెలుపు ఓటముల అంచనాలు పై వారం ముచ్చటించుకుందాం!

## జిల్లావార్తలు

(5 పేజీ తరువ)

గ్రామంలోని రెండు వర్గాల వారూ దీని విషయమై చాలా పట్టుదలగా వున్నారు. చేపల దోపిడిని ఆపడ పెట్టిన పోలీసు పైకి రాళ్లతో యుద్ధానికి వచ్చారట. ఒక ఎస్ఐకి దెబ్బలు తగిలాయి. కలెక్టరు గారు రెండు పక్షాలను సమావేశ పరచి శాంతి నెలకొల్పడం అవసరం. లేకుంటే ఈ గొడవ గ్రామంలో అశాంతిని రేకెత్తించేట్టుంది!

### పొదలకూరు

### ఆటల పోటీలు

పొదలకూరు ఎ.సి. సుబ్బారెడ్డి మెమోరియల్ సంచార మహిళా గ్రంథాలయం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని స్త్రీలకు ఆటల పోటీలు నిర్వహించారు. పోటీల్లో పలువురు మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. హోరా హోరీగా జరిగిన త్రోబాల్ పోటీలో ఎ. అనిత జట్టు ప్రథమ స్థానం, జి. వరలక్ష్మి జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి. లక్కీ కార్నర్‌లో విజయలక్ష్మి, సునీత జట్టు, వివాహితుల నడక పోటీలో జి. వరలక్ష్మి, శారదలు, అవివాహితుల పోటీలో ప్రేమచంద్ర, సువర్ణ ముఖిలు విజేతలయ్యారు. నెల్లూరు శ్రీ కృష్ణదేవరాయ రెసిడెన్షియల్ స్కూల్ కార్యదర్శి శ్రీమతి టి. ప్రభావతి గెలుపొందిన వారికి బహుమతులంద జేశారు.

## నెల్లూరు ముచ్చట్లు

7 పేజీ తరువ

(స్వతంత్రులు) మొత్తం 24 నామినేషన్లు దాఖలైనాయి. అందులో ఏడుగురు విత్‌డ్రా చేసుకున్నారు.

### మరణాలు

రుచి, శుచి, స్థాయిలలో మార్పు లేకుండా నిర్వహించిన కోమల విలాస్ భోజన హోటల్ ప్రొప్రయిటరు శ్రీ పి.ఎస్. వెంకటాచలం (74) 27 తేది దివంగతులైనారు. ఆయనకు భార్య, ఐదురు కుమారులు, ఆర్గురు కుమార్తెలు వున్నారు. పెద్ద కుమారుడు అమెరికాలో ఇంజనీరుగా, చిన్న కుమారుడు నిజామాబాద్‌లో డాక్టరుగా వున్నారు.

కోమల విలాస్ కాఫీ హోటలు, ఆ పిమ్మట భోజన హోటలు పెట్టిన నారాయణ అయ్యర్ వెంకటాచలాన్ని 1940లో నెలూరుకు తీసుకొని వచ్చారు. విద్యుచ్ఛక్తి వెంకటాచలం జర్మని ఊపు జ్ఞాపకం – తన విశ్వాస పాత్రత, విధేయతలతో నారాయణ నాయర్ హృదయాన్ని దోచగొని, ఆయన మలబార్ పోయినప్పుడు, భోజన హోటలును పొందగలిగారు వెంకటాచలం. కర్నాటక గాత్ర సంగీతంలో మంచి ప్రవేశం గల వ్యక్తి. రేడియోలోను, ఇతర సందర్భాలలోనూ కచ్చేరి లిచ్చారు. సౌమ్యుడు, ఇతర ప్రసక్తిలేని వాడు.

* * *

కొండు పాళెం – వుత్సాహ వంతుడైన కాంగ్రెస్ అభిమాని యువకుడు శ్రీ దొడ్ల రాజగోపాల రెడ్డి 10 తేది హృద్రోగంతో మృత్యువాత పడ్డారట. భార్య, పిల్లలు వున్నారు. రాజ గోపాల రెడ్డి కలివెల పాళెం– శ్రీ పోతల వెంకట కృష్ణారెడ్డి మేనల్లుడు.

* * *

దుగరాజ పట్నం గ్రామ ముఖ్యుడు శ్రీ అవయ ముఖారి వెంకటరత్నం నాయుడు భార్య శ్రీమతి శకుంతలమ్మ (68) కాలధర్మం చెందింది. ఆమెకు ఐదుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు.

పై కుటుంబాల వారికి మా సానుభూతి.

## జనవాణి

(3 పేజీ తరువ)

### రేషన్ కార్డులు

నెల్లూరు టవున్‌లో రేషన్ కార్డులకు బదులుగా కాగితాలిచ్చి 9 నెలలయ్యింది. ప్రస్తుతం ఈ కాగితాల పై సరకులిస్తున్నారు. ఇచ్చిన కాగితాలు చిరిగి పోయే స్థితి చేరుకున్నాయి. కార్డుల గూర్చి రేషన్ షాపుల వారిని అడిగితే సమాధానం లేదు.

మద్రాస్ – ఎం. వేణుగోపాల్


శుభకార్యములకు, డిన్నర్లకు ఫోన్: 27873

**శ్రీ రాజ్ హైరర్స్**

12/918, సంతపేట – నెల్లూరు - 1 (మునుసూరి బస్టాండు దగ్గర)

మా వద్ద స్టార్ హోటల్ తరహాలో బఫే స్టాల్స్, హాట్ కేసెస్, ఫైబర్ ప్లేట్లు, ఫైబర్ కుర్చీలు షామియానాలు, ఓబుల్స్, వైరు కుర్చీలు, పింగాణీ ప్లేట్లు, వంట సామాన్లు బాడుగకు లభించును.

– ప్రత్తి సూరి


ROOPA ADS – 25885

*With best Compliments to*

*The Club*

ON THE OCCASION OF ITS "BHOOMI POOJA"
ON 3-5-93 AT SARASWATHI NAGAR, NELLORE

From
**SIDDHAVARAPU RAMALINGA REDDY & BROTHERS**




**Prince**

**SUITINGS & SHIRTINGS**

16/483, Trunk Road, Nellore
Ph: 27748.

మా ఆహ్వానాన్ని మన్నించి 28-4-93 తేది మా "ప్రిన్స్" షోరూంను ప్రారంభించిన
శ్రీ ఆనం వివేకానందరెడ్డి గారికి, ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ చెన్నారెడ్డి పెంచల రెడ్డి గారికి
ఈ ప్రారంభోత్సవమునకు విచ్చేసి అభినందనలు తెలిపిన బంధుమిత్రులకు, ఖాతాదారులకు,
పత్రికా ముఖంగా అభినందనలు తెలిపిన శ్రేయోభిలాషులకు ఇవే మా

**హృదయ పూర్వక కృతజ్ఞతాంజలులు**

B.R. Ads.,

